ప్రకాశం జిల్లా                                                                                    తేది:05.04.2025

**సింగరాయకొండ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ A.R దామోదర్ ఐపీఎస్ గారు**

**పెండింగ్ కేసులపై ఆరా, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించిన జిల్లా ఎస్పీ గారు**

**నేర నియంత్రణ, అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలి**

**సైబర్ నేరాల బారిన పడకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు**

పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి సింగరాయకొండ పియస్ ను శనివారం జిల్లా ఎస్పీ గారు సందర్శించి పోలీస్ స్టేషన్ యొక్క రికార్డులు, కేసుల పురోగతి, సిబ్బంది హాజరు మరియు వారి పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిసరాలు, కేసుల్లో సీజ్ చేసిన వాహనాల శ్రేణిని తనిఖీ చేశారు.

పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసులను పరిశీలించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని, ఏమైనా సందేహాలు తలెత్తితే ఉన్నతాధికారుల సలహాలతో పరిష్కరించే విధంగా పనిచేయాలని సూచించారు. ఉమెన్ హెల్ప్ డెస్క్ పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, రికార్డులు అప్డేట్ చేసుకోవాలన్నారు. దొంగతనాలు మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నివారించేందుకు పగలు, రాత్రి గస్తీలను పునర్వ్యవస్థీకరించి నేరాలు నివారించేందుకు పటిష్ట గస్తీ ఏర్పాటు చేయాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేయాలని, చెడునడత కలిగిన వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.

రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పని చేయాలన్నారు. సైబర్ నేరాలు జరగకుండా ప్రజలు సైబర్ మోసాలకు గురి కాకుండా అవగాహన కల్పించాలని కోరారు. శక్తి యాప్, గుడ్ టచ్ బ్యాట్ టచ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, సి.సి కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతను తెలియచేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని, వీలైనంత తక్కువ సమయంలో సి.సి కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. సిబ్బంది బాధ్యతగా పని చేయాలి, బాగా పని చేసే సిబ్బందికి రివార్డ్స్ ఉంటాయన్నారు. విధులు నిర్వహణ తోపాటు ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. విధులు పరంగా ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలకు పోలీసు సేవలను వేగంగా అందించాలని, సాంకేతిక ను సద్వినియాగం చేసుకుని మరింత సమర్ధవంతంగా పనిచేయాలన్నారు.

జిల్లా ఎస్పీ గారి వెంట సింగరాయకొండ సిఐ హాజరత్తయ్య, సింగరాయకొండ ఎస్సై మహేంద్ర మరియు సిబ్బంది ఉన్నారు.













